క్లుప్తంగా

రంగనాథుడి సన్నిధిలో న్యాయమూర్తి



వనపర్తి రూరల్: శ్రీరంగాపురం రంగనాథ స్వామి ఆలయాన్ని శనివారం మహబూబ్‌నగర్ సీనియర్ సివిల్ నాయమూర్తి రాధిక కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను వివరించి స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి వేద ఆశీర్వచం చేశారు.

రామలింగేశ్వరస్వామి సన్నిధిలో డీఎం

అడ్డాకుల: కందూర్ శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని శనివారం రాత్రి మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్(డీఎం) సుజాత, అసిస్టెంట్ మేనేజర్ రాంజీ జయప్రకాష్ సందర్శించారు. అర్చకులు ప్రధాన ఆలయంలోని శివలింగానికి అభిషేకం చేయించి తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలతో సత్కరించారు.

నీళ్లు రాలేదని నిరసన

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని గ్రామస్తులు, మహిళలు శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడుతూ కొన్నిరోజులుగా గ్రామానికి 'భగీరథ' నీరు అందడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి భగీరథ నీళ్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు ఉన్నారు.

రాజ్యాంగాన్ని దెబ్బతీసే కుట్రలు

మహమ్మదాబాద్: రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు కొన్ని పార్టీలు కుట్రలు చేస్తున్నాయని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, డీసీసీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం జూలపల్లి, దేశాయిపల్లి, మొకర్లాబాద్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని ఎంతో గొప్పగా భావిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కేఎం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతీబాయి, ముకుందం, వేణుగోపాల్‌రెడ్డి, పవన్, నాగయ్య, వెంకట్రాములు, నర్సింహారెడ్డి, నారాయణ తదితరులున్నారు.

గొప్పలు చెప్పకోవడం మానుకోవాలి

గండీడ్: ఏడాదిన్నరగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ మండలాధ్యక్షుడు ప్రభునాయక్ అన్నారు. శనివారం మండలంలోని కప్లాపూర్, లింగాయిపల్లి గ్రామాల్లోని రేషన్ షాపులపు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం గరీబ్ కల్యాణ్ యోజన పథకం ద్వారా బియ్యం ఇస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చెపుతున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల కిలోల సన్న బియ్యం ఇస్తే దానికి ఒక్క కిలో రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఇస్తూ తామే ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ప్రతి రేషన్‌షాపులో ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నరేందర్, కృష్ణయ్య, శ్రీనివాస్‌గౌడ్, నర్సయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు శెట్టిశేఖర్ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్ర చేపట్టి గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరిగారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, నిరంజన్, బగ్గి బాలరాజు, పటేల్ నర్సింహ్మారెడ్డి, సాయిరెడ్డి, సంతోషి పాల్గొన్నారు.

గోవుల రక్షణ బాధ్యతగా భావించాలి

జడ్చర్ల: గోవుల రక్షణ ప్రతి హిందువు బాధ్యతగా భావించాలని అఖిల భారతీయ గోరక్ష సహ ప్రముఖ్ ఆకారపు కేశవరాజు పిలుపునిచ్చారు. శనివారం జడ్చర్ల మాదవీయంలో జరిగిన గోరక్షకుల సమావేశానికి ఆరుజిల్లాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ గోహత్యలకు కొందరు పాల్పడుతున్నారని, హిందువులు ఎంతో పవిత్రంగా గోమాతను పూజిస్తారని అన్నారు. గోహత్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీహెచ్‌పీ ఆధ్వర్యంలో త్వరలోనే గోరక్షణకు పలు కార్యక్రమాలు చేపడుతామన్నారు. వీహెచ్‌పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల వెంకన్న, విభాగ కార్యదర్శి నరేందర్, వెంకట్, లక్ష్మీనారాయణ, రాజయ్య, జగ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎస్పీ డి.జానకి



కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టరేట్ ఉద్యోగులు



కాంగ్రెస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఒబేదుల్లా కొత్వాల్

ఆదర్శం.. జగ్జీవన్‌రాం జీవితం

- సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి
- ఎస్పీ డి.జానకి
- బాబు జగ్జీవన్‌రాంకు పలువురి ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్: బాబు జగ్జీవన్‌రాం ఆలోచనలు యువత తెలుసుకోవాలని ఎస్పీ డి.జానకి అన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జోగుళాంబ జోన్–7 డీఐజీ, ఎస్పీ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎస్పీ నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. అదనపు ఎస్పీలు రాములు, సురేష్‌కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, ఆర్‌ఐలు కృష్ణయ్య, రవి పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, కలెక్టరేట్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ మహబూబ్‌నగర్ లోని తెలంగాణ చౌరస్తాలో జగ్జీవన్‌రాం విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ, టీఎస్‌జేఏ, టీజేఏ నాయకులు, మున్సిపల్‌మాజీ చైర్మన్ ఆనందర్‌కుమార్‌గౌడ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒబేదుల్లా కొత్వాల్, బీసీటీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటాపూలమాలు వేసి నివాళులర్పించారు.

■ జడ్చర్లలో జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలతతో పాటు కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ దేవరకద్రలోని అంబేద్కర్‌నగర్‌లో జగ్జీవన్‌రాం చిత్రపటానికి వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ కోయిల్‌కొండలోని పంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ నవాబుపేట, యన్మన్‌గండ్ల, రుద్రారం, లింగంపల్లి, కొల్లూర్, దయపంతులపల్లి, లోకిరేవులో జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ అడ్డాకుల, మూసాపేట మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జగ్జీవన్‌రాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ గండీడ్‌తో పాటు వెన్నాచేడ్‌లో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ హన్వాడలోని జగ్జీవన్‌రాం చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.

■ మహమ్మదాబాద్‌లో జగ్జీవన్‌రాం విగ్రహానికి శాంతిబాయి, కేఎం నారాయణ, విష్ణువర్ధన్‌రెడి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ మిడ్జిల్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జడ్చర్లలో జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్, ప్రజాసంఘాల నాయకులు



జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగించాలి

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: డా.బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నచింతకుండట మండలం దమగ్నాపురంలో జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తెలంగాణ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నవాబుపేటలో..



మూసాపేట మండలం నిజాలాపూర్‌లో..



కోయిల్‌కొండలో..

ఉపాధ్యాయుడి కుటుంబానికి చెక్కు అందజేత



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన ఉపాధ్యాయుడు శంకరయ్య ఇటీవలే మరణించారు. శనివారం ఆయన కుటుంబానికి యూటీఎఫ్ సంక్షేమ నిధి నుంచి రూ.6లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ యూటీఎఫ్ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు రెండేళ్ల కాలంలో రూ.36 లక్షలు ఖర్చుచేసినట్లు పేర్కొన్నారు. నాయకులు కిష్టయ్య, ఉమాదేవి, భాస్కర్, అజయ్, మన్యం, వేణుగోపాల్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

జడ్చర్ల టౌన్: నియోజకవర్గంలోని ఊర్కొండపేటలో మహిళపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లైంగిక దాడిని ఖండిస్తున్నామన్నారు.ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రాలు చాలా ఉన్నాయని, వాటన్నింటి వద్ద సరైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రజక సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాలస్వామిగౌడ్ పాల్గొన్నారు.

నిందితుడిపై కేసు నమోదు

అడ్డాకుల: మూసాపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడిపై రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయ రికార్డు అసిస్టెంట్ చంద్రాయుడు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ ఎం.వేణును కలిసి ఫిర్యాదు అందజేసిన రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు నిందితుడిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రాయుడి ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అధికారులు కార్యకర్తల్లా పని చేయొద్దు

అడ్డాకుల: ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పని చేయొద్దని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మాయాదవ్, మాజీ జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ అన్నారు. మూసాపేట మండల కేంద్రంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ నాయకులతో ఒకలా, ప్రతిపక్ష పార్టీ నాయకులను మరోలా చూడొద్దని సూచించారు. అధికార పార్టీ నాయకులు దోపిడికి పాల్పడుతున్నారని, దేవరకద్ర నియోజకవర్గంలో ఇసుకను ఎక్కడికక్కడ కొల్లగొడుతున్నారని ఆరోపించారు. రవీందర్‌రెడ్డి, రవి తదితరులున్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

భూత్పూర్: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ అన్నారు. శనివారం పట్టణంలోని చౌరస్తాలో మహబూబ్‌నగర్ ఎంవీఎస్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనంలో వేర్వేరుగా వేయాలని అన్నారు. కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ నిర్వాహకులు సుభాషిణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులతో అప్రమత్తంగా ఉండాలి

- జడ్చర్ల సీఐ కమలాకర్
- బాదేపల్లిలో కార్డెన్ సెర్చ్

జడ్చర్ల: అనుమానితులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల సీఐ కమలాకర్ పేర్కొన్నారు. శనివారం నిమ్మబాయిగడ్డ, ఫజల్‌బండ కాలనీల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికెళ్లి వివరాలు సేకరించారు. అద్దెకు ఉంటే వారి చిరునామాలు, ఆధార్‌కార్డులను పరిశీలించారు. వాహనాలను సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి ఆరా తీశారు. సరైన పత్రాలు లేని 15 బైక్‌లతో పాటు ఓ ఆటోను స్వాధీన పర్చుకున్నారు. ఈ సందర్భంగా సీఐ ఆయా కాలనీల వాసులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలను సేవించడం చట్టవిరుద్ధమన్నారు. మత్తులో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో ఆధార్‌కార్డులను పరిశీలించి వారి సమాచారాని సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ నాగార్జునగౌడ్, ఎస్‌ఐలు చంద్రమోహన్, జయప్రసాద్, మల్లేష్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ కమలాకర్

సీతమ్మను సన్మానించిన ఎమ్మెల్యే

చిన్నచింతకుంట: రాష్ట బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. శనివారం మండలంలోని పర్కాపురానికి ఆమె చేరుకోగా ఎమ్మెల్యే సీతమ్మ నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీతమ్మకు అభినందనలు

దేవరకద్ర: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్ పర్సన్‌గా నియమితులైన కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని శనివారం పలువురు ఘనంగా సన్మానించారు. పర్కాపురంలోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోనరాజశేఖర్ శాలువాతో సీతాదయాకర్‌రెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. వడ్డెమాన్ మాజీ ఎంపీటీసీ శివకుమార్, దేవరకద్ర మండల నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆది హన్మంతరెడ్డి, రఘుపతిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, గోపాల్, రాంపాండు, హన్మంత్‌రెడ్డి, కౌకుంట్ల నాయకులు నాగయ్యశెట్టి, విష్ణు, జ్ఞానేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు సీతమ్మను సన్మానించారు.



సీతాదయాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్

పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం



మహమ్మదాబాద్‌లో గాధిర్యాల్‌లో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న నాయకులు

మహమ్మదాబాద్: పేదల కడుపు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ తెలిపారు. శనివారం మండలంలోని గాధిర్యాల్, అన్నారెడ్డిపల్లి గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పేదలందరికి సన్నబియ్యం

నవాబుపేట: నిరుపేదలందరికి సన్నబియ్యం అందించి వారికి చేయూతనిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేష్‌గౌడ్ తెలిపారు. శనివారం డీలర్ల సంఘం జిల్లా నాయకుడు నారాయణతో కలిసి మండలంలోని దేపల్లిలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వెంకటేష్, రాములు, రాజుగౌడ్ పాల్గొన్నారు.

గండీడ్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పథకం పేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మన్సూర్‌పల్లి, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.

దళితుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ హత్య కేసులో కుటుంబ యజమాని కోల్పోయిన వారి కుటుంబాలకు ఉద్యోగావకాశాలు కల్పించాలంటూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ విజయేందిరకి వినతిపత్రం సమర్పించారు. అట్రాసిటీ బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని, కళాశాల సంక్షేమ వసతిగృహాల్లో పనిచేస్తున్న వర్కర్లను ఔట్‌సోర్సింగ్‌గా గుర్తించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

జడ్చర్ల టౌన్: రైల్వేస్టేషన్ మార్గంలో శనివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ నర్సింగ్‌రావు ప్రారంభించారు. వేసవికాలంలో రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయటంపై మాదిగ ఉద్యోగుల సమాఖ్య సభ్యులను ఆయన అభినందించారు. డీటీ కిశోర్, సమాఖ్య అధ్యక్షుడు కావలి కృష్ణ, గౌరవాధ్యక్షుడు మోహన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి జీవన్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో..

కోయిల్‌కొండ: స్థానిక వివేకానందచౌరస్తాలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేసి ప్రారంభించారు. కలెక్టర్ ఆదేశానుసారం పంచాయతీలో చలివేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు కార్యదర్శి రమేష్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు జి.రవీందర్, వై. విద్యాసాగర్‌గౌడ్, కృష్ణయ్య, బండి యాదవ్‌కుమార్, జగన్‌గౌడ్, గౌస్, రామస్వామి, నాగరాజు, విక్రమ్ పాల్గొన్నారు.



జడ్చర్లలో చలివేంద్రం ప్రారంభించిన తహసీల్దార్ నర్సింగ్‌రావు

శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో ముదిరాజ్ వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు రాకేష్‌పటేల్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు అన్యాయం చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజ్‌ల నుంచి శ్రీహరికి మంత్రి పదవి కేటాయిస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఫొటోగ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రఫీక్

చిన్నచింతకుంట: ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన రఫీక్‌ను ఆ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రఫీక్‌ను శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. జిల్లా నాయకులు సత్యం, బాలచందర్, అంజి, రవి, యాకోబ్, నజీర్, ఖాదర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జడ్చర్ల: వేసవి కాలంలో తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా వాటర్‌మెన్లు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇప్పటికే ప్రజల నుంచి వారిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. పరిశ్రమలు ఉన్న జడ్చర్ల, బాలానగర్ మండలాల పరిధిలో పరిశ్రమలకు ఎక్కువగా నీటిని సరఫరా చేస్తూ ప్రజలకు తక్కువగా సరఫరా చేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. అలాంటి వారిని గుర్తించినా మానవత్వ దృష్ట్యా ఉద్యోగాల నుండి తొలగించలేక పోయామని, అదే నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

ధ్యాన సమావేశం విజయవంతం చేయాలి

హన్వాడ: మండలంలోని దాచక్‌పల్లిలో ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ధ్యాన సమావేశానికి ధ్యానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ కొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజయ్ ముదిరాజ్, పీసీఎస్ఎస్ కంపెనీ ఎండీ నరేందర్ హాజరు అవుతారని పేర్కొన్నారు. ధ్యానంపై అవగాహన కల్పిస్తారని, ధ్యానులు హాజరుకావాలని కోరారు.

హజిలాపూర్‌లో నాటక ప్రదర్శన

దేవరకద్ర: మండలంలోని హజిలాపూర్‌లో శనివారం 'నాగార్జున చరిత్ర యక్షగానం' నాటక ప్రదర్శన నిర్వహించారు. నాటక రూపకర్త నారాయణగౌడ్, ప్రదర్శన దాత శ్రీనివాస్‌గౌడ్ పర్యవేక్షించారు. గ్రామీణులు నాటక ప్రదర్శనలను ఇప్పటికీ ఆదరించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. పాత్రదారులు చంద్రశేఖర్‌గౌడ్, బాల్‌రాజుగౌడ్, ఆశన్న, భీంరెడ్డి, రవికుమార్, అంజనేయులు, సత్యప్ప, రాములు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఆలయాల ముస్తాబు

జడ్చర్ల టౌన్: శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించేందుకు మండలంలోని ఆలయాలు ముస్తాబవుతున్నాయి. స్థానిక హౌసింగ్ బోర్డు ఆంజనేయస్వామి, విజయనగర్ కాలనీ, లక్ష్మీనగర్, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, సాయినగర్ సకలదేవతల, రాం మందిరం, పాతబజార్ హనుమాన్, నాగసాల హనుమాన్, ఇంపీరియల్ గార్డెన్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి, సత్య సాయిబాబ, బూరెడ్డిపల్లి ఆలయాల్లో కల్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం కల్యాణం జరిపించి అన్నదానాలు, సోమవారం పట్టాభిషేక మహోత్సవం చేసి ఉత్సవాలు ముగిస్తారు.

నేడు శ్రీరామనవమి

నవాబుపేట: శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. నవాబుపేట, లోకిరేవు హనుమాన్ దేవాలయాల్లో, కారుకొండలో రామాలయం, దరిపల్లిలో తిరమలదేవుని గుట్టపై, పోమాల్ చెన్నకేశవస్వామి, కొల్లూర్ పరిదిలోని కేశవరావుపల్లి, మరికల్, కల్మన్‌కల్వ గ్రామాల్లో కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు ఆయా దేవాలయాల నిర్వాహకులు ఏర్పాటుచేశారు. నవాబుపేటలో రాములోరి పెళ్లికి సంబంధించిన శుభలేఖలు ఉత్సవ కమిటీ ప్రజలందరికీ పంపిణీ చేసింది.



ఏర్పాట్లు పూర్తి

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలోని ప్రసన్నాంజనేయస్వామి, చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవాలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని కోయిల్‌సాగర్, అజిలాపూర్, నాగారం, గూరకొండ కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు, పుట్టపల్లి, పేరూర్‌లో సీతారాముల కల్యాణం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా పల్లకీ సేవ

గండీడ్: శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలంలోని వెన్నాచేడ్‌లో పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. శనివారం లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి దేవతామూర్తులను పల్లకీలో ఉంచి వేద మంత్రోచ్ఛరణాలతో ఊరేగిస్తూ చెరువుబండ మీద ఉన్న సీతా రామస్వామి దేవాలయానికి తీసుకొచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి దేవతామూర్తులను గర్భగుడిలో ఉంచారు. శకటోత్సవం నిర్వహించారు.

రేపటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

చిన్నచింతకుంట: మండలంలోని బంద్రపల్లి గ్రామ సమీపంలో వెలసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7నుంచి 14వ తేదీ వరకు వారం రోజులు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక దర్మకర్త శ్రీ సదానందయోగీశ్వర్లు తెలిపారు. 7వ తేదీ సోమవారం స్వామివారికి అలంకరణోత్సవం, నూతన కవచం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. 12న స్వామి అమ్మవార్ల కల్యాణం, రథోత్సవం, 13న భజన పోటీలు, దంపతులతో యజ్ఞ కార్యక్రమం, 14న 500 మంది దంపతులతో యజ్ఞం, ప్రత్యేకపూజలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దేవాలయానికి విరాళం

నవాబుపేట: మండలంలోని కూచూర్‌లోని శివాంజనేయస్వామి దేవాలయంలో దాతలు విరాళం అందించారు. గ్రామానికి చెందిన మల్లయ్య, సత్తెమ్మ దంపతులు రూ.4 లక్షల విలువైన ఆంజనేయస్వామి ఇత్తడి తొడుగులు, డ్రమ్స్‌తో పాటు వివిధ రకాల ఉత్సవాల వస్తువులు అందించారు.